## ఇక నుండి... ఎన్టీఆర్ ఆరోగ్య సేవ

పేరు మార్పును ప్రకటించిన ప్రభుత్వం

02








# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 14 జూలై 2024


సంపుటి: 14, సంచిక: 100, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కాంగ్రెస్‌లో గూడెం చేరికకు రంగం సిద్ధం



పటాన్ చెరు జూలై 13 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి చెందిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ సొంత జిల్లా అయిన ఉమ్మడి మెదక్‌లో మిగతా2లో..




### పట్టాలు తప్ప.. పనితనం ఉండని..

# చదువెందుకు?

## జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత

ఈ ఏటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్

200 ఎకరాల్లో ఏఐ సిటీ నిర్మాణం

పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకు నష్టం జరుగుతుంది

ఉద్యోగాల కోసం కొట్లాడి..వాయిదా వేయమంటారా

రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామాకు బలి కావద్దు

ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సాధించాలి

త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు

గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్ వన్ స్థానం

జెఎన్‌టియు సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్‌జూలై 13(నిఘా న్యూస్):** పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని మిగతా2లో..

## బిజెపిని... తిరస్కరిస్తున్న ఓటర్లు

ఉప ఎన్నికల ఫలితాల్లో భంగపాటు

13 స్థానాల్లో కేవలం 2 స్థానాలకే బిజెపి పరిమితం

11 స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థుల విజయం







*న్యూఢిల్లీ జూల్కె 13(నిఘా న్యూస్):* వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపికి భంగపాటు జరిగింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి గట్టి పోటీ ఇచ్చిన ఇండీ కూటమి ఈనెల 10న జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ అదే స్థాయిలో పోటీ ఇచ్చింది. మొత్తం 7 రాష్టాల్లో 13 స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు వెలువడ్డాయి. ఇండీ కూటమి 10 సీట్లు గెలుచుకుంది. అటు బీజేపీ మాత్రం కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. ఇండీ కూటమిలోని పార్టీలైన మిగతా2లో..

## ఎవరి కాళ్లకు దండం పెట్టొద్దు

ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే,
వారి కాళ్లకు నేను దండం పెడతా : చంద్రబాబు




*అమరావతి జూలై 13(నిఘా న్యూస్):* కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు విలేకరులతో చిట్‌చాట్ చేశారు. 'ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా అని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన గాంధీ

తొమ్మిదికి చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వలసలు

ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి కండువా కప్పి ఆహ్వానించిన సిఎం

ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక




**హైదరాబాద్ జూలై 13(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా, శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మిగతా2లో..

## 24 కోట్లతో...బోర్డు తిప్పేసిన జాగృతి

నగరంలో మరో భారీ మోసం

వసూళ్లు చేసి బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ



**హైదరాబాద్ జూలై 13(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయట పడిరది. ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని మిగతా2లో..

## దేవాలయాల్లోకి... రాజకీయాలు చొరబడటం దారుణం

అమరావతిలో గోకుల క్షేత్ర నిర్మాణం అభినందనీయం

మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ



**అమరావతి జూలై 13(నిఘా న్యూస్):** అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు మిగతా2లో..

## మానవత్వం లేని కాంగ్రెస్ పాలన


80 ఏళ్ల ముసలావిడకు పెన్షన్ వాపస్ నోటీసులు

కాంగ్రెస్ సర్కార్‌వి వింత చేష్టలంటూ కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్ జూలై 13(నిఘా న్యూస్):** హామీల అమలు, సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కనపెట్టి, ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడంపైనే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల నుండి సొమ్ముని వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్ధిదారుల నుండి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ మిగతా2లో..

## ఎపిలో ఐపిఎస్‌ల బదిలీలు




పలు జిల్లాలకు కొత్తగా ఎస్పీల నియామకం

**అమరావతి జూలై13(నిఘా న్యూస్):** ఏపీలో ప్రభుత్వం భారీగా ఐపీఎస్‌లను బదిలీ చేసింది. మొత్తం 37 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీఓ ఆర్టీ నంబర్ 1252 జారీ చేశారు. పాలనలో ప్రక్షాళన తీసుకురావడానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వీరిద పట్టు పెంచుకునే ప్రయత్నంలో భాగంగా ఈ బదిలీలు చేపట్టారు. చర్యల్లో భాగంగా ఇప్పటికే ఐపీఎస్ మిగతా2లో..

## రండి కలసి అభివృద్ధి చేసుకుందాం




సేవ చేసేందుకే భగవంతుడు పునర్జన్మ ఇచ్చాడు

కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో చంద్రబాబు

*అమరావతి జూలై 13(నిఘా న్యూస్):* మంచి చేయాలనుకునేవారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవని సీఎం చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 'మంచి చేసే వారందరికీ ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉంటుంది. మంచి చేసే వారంతా ఏపీలో ఇక ముందుకు మిగతా2లో..

## సమస్యలకు భయపడి పారిపోవద్దు

మాదక ద్రవ్యాల నిర్మూలను కృషి చేయాలి

పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి

పెడ ధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం

స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



*హైదరాబాద్ జూలై 13(నిఘా న్యూస్)* డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మిగతా2లో..

# పట్టాలు తప్ప.. పనితనం ఉండని.. చదువెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప, వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో




అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జేఎన్టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

## కాంగ్రెస్‌లో గూడెం చేరికకు రంగం సిద్ధం





(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీని దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం పావులు కదుపుతుంది. గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు నలుగురు శాసనసభ్యులు ముఖ్యమంత్రిని కలిసినప్పటి నుంచి ఎమ్మెల్యేల చేరికపై ప్రచారం సాగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని నిజం చేస్తూ శనివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి చెందిన అనుచరులు సోషల్ మీడియాలో పెట్టిన ఫోటోలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దీంతో మహిపాల్ రెడ్డి చేరికపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న వేళ శనివారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిపినట్లు సమాచారం. త్వరలో తన అనుచరులతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

## సమస్యలకు భయపడి పారిపోవద్దు




(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చన్నారు. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో స్జబెక్ట్ నేర్పించడమే కాదు.మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. వీరీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు, నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు వీరీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో అది వీరీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది. మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు అని రేవంత్ పేర్కొన్నారు.

## దేవాలయాల్లోకి... రాజకీయాలు చొరబడటం దారుణం



(మొదటిపేజీ తరువాయి)

చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరోధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఇందులో ఇస్కాన్ సంస్థ ముందుండటంతో పాటు ఎంతోమందికి అన్నదానం కూడా చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అన్నా క్యాంటీన్లను సీఎం చంద్రబాబు ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించడటం శుభపరిణామమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందన్నారు. అమరావతి నగరంలో నూతన ఆధ్యాత్మిక ఒరవడికి శ్రీకారం చుట్టటం శుభసంకేతమన్నారు. దేవాలయాల్లో కూడా రాజకీయాలు చొరబడి, ఆలయాలు నిర్మించకుండా చేసిన ప్రభుత్వాలను మనం చూశామని పేర్కొన్నారు. దేవుడు ఉన్నాడు కాబట్టే ఎన్నో అవరోధాలు అధిగమించి గోకుల క్షేత్రం నిర్మాణానికి చంద్రబాబు సారధ్యంలో మార్గం సుగమమైందని ఎన్వీ రమణ అన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, ఆచార వ్యవహారాలను కాపాడటం ఎంతో ముఖ్యమని ఎన్వీ రమణ పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా గతంలో అన్న క్యాంటీన్లకు ఇస్కాన్ సంస్థ ఎంతో తోడ్పాటునిచ్చిందన్నారు. ఎవరూ అర్ధాకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఇస్కాన్ సంస్థ ఎంతోమందికి అక్షయపాత్ర ద్వారా అన్నదానం చేస్తోందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

## మానవత్వం లేని కాంగ్రెస్ పాలన

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం మొదలు పెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో కారణాలు చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నించడం అమానవీయ వైఖరికి నిదర్శనం. కనుక వెంటనే పేదల వీరీద ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వీరీద ప్రజలే తిరగబడతారు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 24 కోట్లతో... బోర్డు తిప్పేసిన జాగృతి

(మొదటిపేజీ తరువాయి)

నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్సల్టెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్సల్టెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ వీరీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్సల్టెన్సీ.ఉద్యోగం ఊరికే రాదు 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వ లేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవ టంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయిదాటి పోవటంతో, రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్సల్టెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్సల్టెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లి పోయారని కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్సల్టెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించక పోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వక పోవడంతో అందరూ ప్రశ్నించడం మొదలు పెట్టారు.ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్లి చూడగా దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు.

# ఎపిలో ఐపిఎస్‌ల బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం 37 మంది ఐపీఎస్‌లను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల వివరాలిలా..ఉన్నాయి. వకుల్ జిందాల్‌ను విజయనగరం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. ఎం దీపికాను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేశారు. వి. రత్నను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. ఎస్వీ మాధవ్ రెడ్డిని పార్వతీపురం ఎస్పీగా, విక్రాంత్ పాటిల్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా, ఏపీ ఏస్పీ కాకినాడ మూడో బెటాలియన్ కామాండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎస్ సతీష్ కుమార్‌ను గుంటూరు జిల్లా ఎస్పీగా, అమిత్ బర్ధర్‌ను అల్లూరు సీతారామరాజు జిల్లా ఎస్పీగా, తుహిన్ సిన్హాను విశాఖపట్నం సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా, డి . నరసింహా కిషోర్‌ను ఎస్పీ ఈస్ట్ గోదావరికి బదిలీ చేశారు. వి. విద్యాసాగర్ నాయుడును ఎస్పీగా అన్నమయ్య జిల్లాకు బదిలీ చేశారు. బి. కృష్ణారావును ఎస్పీగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు, ఆర్. గంగాధర్ రావును కృష్ణాజిల్లా ఎస్పీగా, అద్నాన్ నయీం అస్మీని ఎస్పీగా పశ్చిమ గోదావరి జల్లాకు, అజితా వేజెండ్లను విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీసు వన్‌గా, కె. ప్రతాప్ శివకిషోర్‌ను ఎస్పీగా ఏలూరు జిల్లాకు, కె.శ్రీనివాసరావును పల్నాడు జిల్లా ఎస్పీగా,మల్లికా గార్గ్‌ను ఏపీ ఎస్పీ 5వ బెటాలియన్ విజయనగరంకు, ఏఆర్ దామోదర్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీగా, జి. బిందు మాదవ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీగా, అదిరాజ్ సింగ్ రాణాను నంద్యాల జిల్లా ఎస్పీగా, వి.హర్షవర్దన్ రాజును వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీగా, కేవీ. మురళి కృష్ణను అనంతపురం ఎస్పీగా, గౌతమి శాలిని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సీపీ లా అండ్ ఆర్డర్ వన్‌గా, ఎల్. సుబ్బరాయుడును తిరుపతి ఎస్పీగా, ఆయనకే ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వి. గీతికాదేవిని ఇంటలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా, జీఆర్. రాధికాను, డీ. మేరి ప్రశాంతిని డీజీపీ ఆఫీసులో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కె. ఆరీఫ్ హాఫీస్, కె. రఘువీరారెడ్డి, సిద్దార్ద్ కౌశల్, సుమిత్ సునీల్, పీ. జగదీష్, ఎస్ శ్రీధర్, ఎం. సత్తిబాబులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశం ఇచ్చారు. ఈ మేరకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రండి కలసి అభివృద్ధి చేసుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

రావాలి. అక్షయపాత్ర స్ఫూర్తితో అతి త్వరలో అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తాం. హరేకృష్ణ సంస్థ దైవసేవతో పాటు మానవ సేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకెళ్లలేం అన్నారు. దైవత్వాన్ని అందరిలో పెంపొందించేలా అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్ కృషి చేస్తున్నారు. 50 మంది ఐఐటీ పట్టభద్రులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక సేవలనూ కొనసాగించాలి. వేంకటేశ్వరస్వామి దయతోనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పేదరిక నిర్మూలన నినాదమే తన లక్ష్యమన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ప్రభుత్వంతోపాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. సమాజానికి ఇంకా ఏదో చేయాలనే ఉద్దేశ్యంతోనే తిరుమల వెంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. తాను నమ్మేదేవుడు, ప్రార్థించే



దేవుడు వేంకటేశ్వర స్వామి అని మరోసారి తెలిపారు. 2003లో తనపై 23 క్లైమోర్ మైన్స్ బాంబు బ్లాస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అప్పుడు తన ప్రాణాలను కాపాడిరది తిరుమల వేంకటేశ్వరుడని గతాన్ని గుర్తు చేశారు. ఆది ఒక మిస్టరీ అని చెప్పారు.ప్రపంచానికి సేవలందించే అవకాశం కోసమే నాకు తిరిగి ప్రాణభిక్ష పెట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే అందరి నినాదం కావాలి. అక్షయపాత్ర ద్వారా ప్రతిరోజు 22 లక్షల మందికి భోజనం పెడుతున్నారు. అన్న క్యాంటీన్లను చిన్న ఫిర్యాదు లేకుండా అక్షయపాత్ర నిర్వహించిందని చంద్రబాబు తెలిపారు. హరేకృష్ణ సంస్థకు అన్నదానానికి దాతలు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాస్‌రాజు రూ.కోటి విరాళం అందజేశారు. పూర్ టు రిచ్ స్ఫూర్తితో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. హరేకృష్ణ సంస్థకు సక్కు గ్రూపు రూ.కోటి విరాళం, యలమంచిలి కృష్ణమోహన్ గ్రూపు రూ.కోటి విరాళం అందించాయి. శ్రీనివాస్‌రాజు, కృష్ణమోహన్, సక్కు గ్రూప్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భూముల ధరలు పెరిగాయని తెలిపారు. రాజధాని అమరావతిలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు సందర్శించి పూజలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొన్నారు. అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్, మంత్రులు నారాయణ, సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

## ఇక నుండి... ఎన్టీఆర్ ఆరోగ్య సేవ







**అమరావతి జూలై 13(నిఘా న్యూస్):** ఏపీలో ఆరోగ్యశ్రీ ట్రస్టుకు గతంలో ఉన్న 'నందమూరి తారక రామారావు వైద్య సేవ పేరును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ పేరును వైసీపీ అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ'గా మార్చింది. ఆరోగ్యశ్రీ అనునది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన ఒక ప్రజారోగ్య కార్యక్రమం. ఈ పథకాన్ని 2007 ఏప్రిల్ 1 న రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. 2014లో ఈ పథకానికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారకరామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చింది. ఈ ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచంలోనే అత్యున్నత ఆరోగ్య బీమా పథంకంగా గుర్తింపు పొందింది. ఈ పథకం కింద అర్హులైన పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తారు. వైద్య సేవలందించడంతో పాటు రవాణా, భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తారు. ఈ పథకం ద్వారా 2014 సెప్టెంబరు నాటికి 26 లక్షల మంది పేద రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అయితే ఈ పథకం కింద 1038 పైగా జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ప్రజారోగ్యమే ప్రధాన ఉద్దేశంగా ఉచిత సేవలు అందిస్తూ ప్రజలు చెడు అలవాట్ల వైపు మరలకుండా చెడు అలవాట్ల ద్వారా కొనితెచ్చుకొనే కొన్ని రోగాలకు ఉచిత సేవలను అందిచండం జరుగుతుంది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు వర్తింప చేస్తున్నారు. ప్రభుత్వం దారిద్యరేఖకు దిగువన ఉన్న పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తుంది. ఈ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నమోదైన ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.

## బిజెపిని... తిరస్కరిస్తున్న ఓటర్లు






(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్,డీఎమ్‌కే, ఆప్ అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో దిగి విజయం సాధించారు. ఇలా బీజేపీకి మరోసారి ఈ కూటమి షాక్ ఇచ్చింది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే పంజాబ్‌లోని జలంధర్‌లో గెలవడం ఆప్‌కి చాలా కీలకమైంది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కే ఇది ఓ పరీక్ష లాంటిది. అంత కీలకమైన నియోజకవర్గంలో 23 వేల ఓట్ల మెజార్టీతో ఆప్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో నాలుగు చోట్ల ఎన్నికలు జరగ్గా అన్ని చోట్లా తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. బీజేపీ వెనకబడిపోయింది. తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి కమ్లేశ్ ఠాకూర్ విజయం సాధించారు. డెహ్రా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. మరో చోట కూడా కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడులో విక్రవంది నియోజకవర్గంలో డిఎంకె అభ్యర్థి విజయం సాధించారు. ఉత్తరాఖండ్‌లో బద్రినాథ్‌తో పాటు మంగళూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగరేసింది. ఈ రెండు చోట్లా బీజేపీ వెనకబడిరది. అటు బిహార్‌లో జేడీయూ అభ్యర్థి ముందు ఆధిక్యంలో ఉన్నప్పటికీ ఆ తరవాత స్వతంత్ర అభ్యర్థి లీడ్‌లోకి వచ్చారు. ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు కొనసాగింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తరవాత వెలువడుతున్న ఫలితాలు కావడం వల్ల ఉత్కంఠ పెరిగింది. పైగా బీజేపీ గ్రాఫ్ పడిపోయిందన్న వాదనలు వినిపిస్తున్న సమయంలోనే ఇలాంటి ఫలితాలు రావడం మరింత కీలకంగా మారింది. మెజార్టీ స్థానాల్లో ప్రతిపక్ష కూటమి అభ్యర్థులే విజయం సాధించడం ఆ పార్టీలకు మరింత జోష్ ఇచ్చింది.

# కాంగ్రెస్‌లో చేరిన గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను



కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

## శివసేనారెడ్డిని సన్మానించిన సతీష్ యాదవ్



**వనపర్తి, జులై 13 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆకాంక్షించారు. శనివారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్త కాపు శివసేనారెడ్డిని హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నో పోరాటాలు చేసి పార్టీ అధిష్టానం నిర్ణయానికి వనపర్తి ఎమ్మెల్యే టికెట్ ను వదులుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ గా అవకాశం కల్పించి ప్రభుత్వం గౌరవాన్ని నిలిపిందని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. రాబోయే కాలంలో ఉన్నత పదవులు పొంది వనపర్తి అభివృద్ధికి సహకరించాలని సతీష్ యాదవ్ కోరారు

## ఉప్పల్ భగాయత్ లో అర్ధరాత్రి విస్తృత తనిఖీలు



**ఉప్పల్, జులై 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఉప్పల్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు వాహనాలను, అను మానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో భగాయత్ ప్రాంతాన్ని విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భగాయత్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.

## పేరుపల్లి లో ఘనంగా మొహరం పీర్ల పండుగ

### బద్రి యాదవ్, వారి మిత్ర బృందం



**కారేపల్లి, జులై 13 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం, పేరుపల్లి గ్రామంలో పీర్ల పండుగను గత మూడు రోజుల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బద్రి యాదవ్ మాట్లాడుతూ, సుమారు 8 సంవత్సరాల తర్వాత మా ఊర్లో మొహరం పీర్ల మహోత్సవం జరపబడుతుంది అని తెలియజేస్తూ, గ్రామంలో ప్రతి ఒక్కరు సహకరించడం వల్ల మేము మళ్లీ పీర్ల పండుగను పెద్ద జరుపుతున్నామని ఎత్తున తెలియజేస్తున్నాం. మా మిత్రులు షేక్. షరీఫ్ పాషా, మల్లెల నరేష్,దుంపటి సతీష్, తుమ్మల శరత్, బోళ్ల మధు, షేక్ నజీర్ రామ్నాథ్, మేస్త్రి శీను, మధ్యాహ్నం నవీన్ ల తోడ్పాటుతో పీర్ల పండుగను జరుపుతున్నాం. ముజావర్లు రాషద్ ఖాన్, అబ్బాస్, అబ్దుల్లా, అహ్మద్న సలహాల సూచనల మేరకు ఈ పండగ భక్తిశ్రద్ధలతో జాతి,కుల మతాలకు అతీతంగా ఈ మొహరం పీర్ల పండుగను జరపడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## చైర్మన్ శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ కుమార్ పటేల్



**రామంతాపూర్, జులై 13 (నిఘా న్యూస్):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె శివ సేనా రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ శివసేన రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డికి ఖడ్గం బహుకరించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ కు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివసేనారెడ్డి పదవికి న్యాయం చేకూరుస్తూ యువతకు, క్రీడాకారులకు సరియైన న్యాయం చేస్తారని పేర్కొన్నారు.



నారాయణపేట జిల్లా మక్తల్ సర్కిల్, కోస్గి సర్కిల్ పరిధి లోని పోలీసు అధికారులకు డి.ఎస్.పి ఎన్ లింగయ్య సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా. డి.ఎస్.పి.మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్..

*-నారాయణపేట, జులై 13 (నిఘా న్యూస్):*

# ఉప్పల్ భగాయత్ సమస్యలను పరిష్కరించాలి





- **జోనల్ కమిషనర్ ను కలిసిన భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు**
- **సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన జోనల్ కమిషనర్**

**ఉప్పల్, జులై 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లేఅవుట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భగాయత్ లే అవుట్ లో సమస్యల గురించి హెచ్ఎండిఏ దగ్గర ప్రస్తావించిన వారు లేఔట్ ఫైల్ ను జిహెచ్ఎంసికి అందజేశామని మీరు జిహెచ్ఎంసి వద్దకు వెళ్లాలని చెబుతున్నారని, స్థానిక ఉప్పల్ జిహెచ్ఎంసి దగ్గరికి వెళ్తే ఇంకా తాము లేఅవుట్ హ్యాండోవర్ చేసుకోలేదని చెప్తున్నారని జెడ్సి కి తెలియజేశారు. జోనల్ కమిషనర్ స్పందించి హెచ్ఎండి అధికారులకు ఫోన్ చేసి మాట్లాడినారు. లేఔట్ ఫైల్ ప్రతిపాదన పరిశీలించి త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. అదేవిధంగా జెడ్ సి.హేమంత్ కేశవ్ పటేల్ కు లేఅవుట్లో నెలకొన్నటువంటి పలు సమస్యలను అసోసియేషన్ కన్వీనర్ మేకల మాసూదన్ రెడ్డి వివరించారు. లేఔట్ లో ఇల్లు నిర్మించుకునే వారి దగ్గర నుంచి హౌస్ పర్మిషన్ టాక్స్, మున్సిపల్ టాక్స్, వసూలు చేస్తున్నారని, పారిశుధ్య పనులు మాత్రం చేయట్లేదని,రోడ్లపై, ఎక్కడి చెత్త అక్కడే కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన పట్టించుకోవడం లేదని తెలియజేశారు. వీధి దీపాలు లేకుండా రాత్రిపూట రోడ్లన్నీ నిర్మానుషంగా, భయానకంగా, ఉన్నాయని, డ్రైనేజ్ అవుట్లెట్ లేకపోవడంతో మాన్ హోల్స్ అన్ని పొంగి పొర్లి రోడ్లపై మునిగి నీరు ప్రవహిస్తుందని, లేఔట్ లో ఏ రోడ్డు చూసినా గుంతల మయంగామారిపోయాయనివివరించారు.కొత్తగాఇల్లు నిర్మించుకున్న వారి ఇంటి నెంబర్లు (శాంతినగర్ కాలనీ, విజయపురి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సరస్వతి నగర్ కాలనీ) తదితర పక్క కాలనీల పేర్లతో అడ్రస్ లు వస్తున్నాయని అలా కాకుండా ఒకే కాలనీ ఉప్పల్ భగాయత్ పేరుతో అడ్రస్ వచ్చేలా చూడాలని కోరారు. లేఔట్ లో బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్ లో క్రికెట్ పేరుతో అర్ధరాత్రి వరకు రోడ్లపై గొడవలు చేయటం గట్టిగా అరవడం వలన లేఔట్ లో నివసించే వారు రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలియజేశారు. 433 ఎకరాల పెద్ద లేఅవుట్ కాబట్టి పారిశుధ్య కార్మికులు, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలన్నిటినీ తెలుసుకున్న జోనల్ కమిషనర్ లేఅవుట్ ఫైల్ ను సేకరించే ప్రతిపాదనను పూర్తిగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యలన్నీటిపై దృష్టి పెట్టి తీర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, పిసాటి అంజిరెడ్డి, బొమ్మల సుధాకర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టిఎక్స్ ఆసుపత్రిలో రోగికి విజయవంతమైన అరుదైన ఆపరేషన్

### మరో మైలురాయి దాటిన టిఎక్స్ ఆసుపత్రి




**ఉప్పల్, జులై 13 (నిఘా న్యూస్):** హైదరాబాద్ టిఎక్స్ ఆసుపత్రిలో హిరాయామా వ్యాధితో బాధపడుతున్న రోగికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. అరుదైన న్యూరాలాజికల్ చికిత్స విధానాన్ని 1959లో కనుగొన్నారని, మరో సారి చికిత్స విజయవంతంగా నిర్వహించి మరో మైలు రాయి దాటినట్లు టిఎక్స్ ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు. టిఎక్స్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ నరేష్ కుమార్ గజ్జాల నేతృత్వంలో అనస్తి టిస్ట్ డా.సందీప్కుమార్, నిర్వహణ బృందం డాక్టర్ కీర్తికర రెడ్డి డాక్టర్ దీపక్ రాజ్, రవీంద్రరెడ్డి సహకారంతో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సెర్వికల్ స్పైన్లో కాంప్రెషన్ తగ్గించేందుకు అధునిక పద్దతులు ఉపయోగించి సర్జరీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ హిరాయామా వ్యాధి చేతులు, మణికట్టు, కండరాల బలహీనతను కలిగించే పరిస్థితి ఉంటుందని, సాధారణంగా వయస్సుతో పురోగమిస్తుందని తెలిపారు. ముఖ్యంగా 20 ఏళ్ల వయస్సు ఉన్న పురుషులను ప్రభావితం చేస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా ఈ హిరాయామా కేసులు తక్కువగా నివేధించబడ్డాయని తెలిపారు. ఆసియా దేశాలలో ఈ వ్యాధి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. రోగి లక్షణాలను తగ్గించడంతోపాటు, వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా మరింత మెరుగైన చికిత్సలు అందించేందుకు వీలు ఉంటుందని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి



### తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్-XX ఐజి వి.సత్యనారాయణ

**హైదరాబాద్, జులై 13 (నిఘా న్యూస్):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్-II.ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి.సత్యనారాయణ అన్నారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా ప్రభుత్వంలో కూడా మంత్రివర్గంలో సభ్యులుగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం 2024-25 విద్యా సం.నికి కొత్తగా ఎన్నుకోబడిన విద్యార్థి మండలి, ఆఫీస్ బేరర్లను అధికారికంగా చేర్చుకుంటూ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ తన వార్షిక ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వి.సత్యనారాయణ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, స్వీయ-క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. గౌరవ అతిథి, అక్షయ విద్యా వ్యవస్థాపక ధర్మకర్త ఎస్.జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో 25 ఏళ్లుగా సేవలందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఇలాంటి విలువైన అవకాశాలను అందించి విద్యార్థుల్లో నాయకత్వాన్ని పెంపొందించడంలో తిరుగులేని సహకారం అందించిన పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండకు విద్యార్థులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రామాంజుల, కరస్పాండెంట్ కె.ప్రభాకర్, ఎస్.ఎస్.సి ప్రిన్సిపాల్ ఫహ్మిదా, సిబిఎస్ఇ ప్రిన్సిపల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్ పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ రైతులకిచ్చిన మాట నీలబెట్టుకోవాలి

### ప్రభుత్వానికి కాంగ్రెస్ కార్యకర్త బొజ్జ భానుచందర్ విజ్ఞప్తి



**హైదరాబాద్, జులై 13 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ రైతులకిచ్చిన మాట నీలబెట్టుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బొజ్జ భాను చందర్ విజ్ఞప్తి చేశారు. రాయగిరి గ్రామం గతంలో అనేక సార్లు కొన్ని వందల ఎకరాలు ప్రభుత్వాలకు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ట్రిపుల్ ఆర్ పేరుతో దాదాపు 280ఎకరాలు మళ్ళీ ఇవ్వడానికి సిద్ధంగా లేమన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంపై అనేక ఉద్యమాలు చేసి రైతులు జైలు జీవితం గడిపిన విషయం తెలిసిందేనని, ఉద్యమంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి కూడా పూర్తి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ గారు నోటా కూడా ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మారుస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి కూడా తాము గెలిచాక రాయగిరి నుండి ట్రిపుల్ ఆర్ పోకుండా మొదటగా వచ్చిన మూటకొండూరుపై నుండి వచ్చే అలైన్మెంట్ నే ఖరారు చేస్తామని రైతులకు మాట ఇవ్వడంతో రైతులు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి అధికారం కట్టబెట్టారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అలైన్మెంట్ మార్చే విధంగా కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నరని తెలిపారు. గత ప్రభుత్వంలా చేయొద్దని రాయగిరి పార్టీ నాయకులు కూడా అనుకుంటున్నారని తెలిపారు. వీలయినంత త్వరగా అలైన్మెంట్ మర్చి రాయగిరి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలి టౌన్ షిప్ నూతన కార్యవర్గం



**ఏ ఎస్ రావు నగర్, జులై 13 (నిఘా న్యూస్):** శ్రీ భావనఋషి వెల్ఫేర్ అసోసియేషన్ పద్మశాలి టౌన్ షిప్ నూతనంగా బాలట్ పద్ధతి ద్వారా ఎన్నికైన ప్యానెల్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని ఏ ఎస్ రావు నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ లో ఉన్న పారిశుధ్య సమస్యలు, స్ట్రీట్ లైట్, సెంట్రల్ లైటింగ్ సమస్యలపై విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే తక్షణం స్పదించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాలనీ సంక్షేమానికై తాము ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, టౌన్ షిప్ ప్రెసిడెంట్ ఎం.నరేంద్ర రెడ్డి, హౌనరరీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాము, జనరల్ సెక్రటరీ నామాల సుగుణేశ్వర్, ట్రెజరర్ సదానందం గౌడ్, మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ లత నర్సింహ, శివా రెడ్డి కుమార స్వామి, పరమేశ్, అఖిల్ రామన్న అంద్రూస్ శ్రావణ్ రవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట రేంజి పరిధిలోని కొత్తపల్లి గ్రామ నదీతీర ప్రాంతంలో సంచరిస్తున్న మొసలిని అటవీశాఖ అధికారులు శనివారం కృష్ణా నదిలో వదిలిపెట్టారు. ఐదు ఫీట్ల పొడవు గల మొసలిని బంధించి కృష్ణానదిలో రెస్క్యూ ఆపరేషన్ ద్వారా వదిలిపెట్టారు..

*-నారాయణపేట, జులై 13 (నిఘా న్యూస్):*

## అభివృద్ధి పనుల్లో డివిజన్ ముందంజలో ఉంది

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**రామంతాపూర్, జులై 13 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ అభివృద్ధిలో ముందంజలో ఉందని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం రామంతాపూర్ భరత్ నగర్లో రూ.75 లక్షల వ్యయం తో రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిలో రామంతాపూర్ డివిజన్ అన్నీ డివిజన్ల కంటే ముందంజలో ఉంటుందని, దశలవారీగా ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. భరత్ నగర్ వాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల కాలనీవాసులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ.ఈ. శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, శాగ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### కాలనీవాసులకు అవగాహన కల్పించిన బిజెపి నేతలు



**వనపర్తి, జులై 13 (నిఘా న్యూస్):** ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ జడ్పీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి పిలుపుమేరకు శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులు తరిగిపోతున్నాయని, దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వర్షపాతం తగ్గుతున్నదని, ఈ పరిస్థితుల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్యుల్, చిలక లక్ష్మీనారాయణ, కడమంచిశివ,విజయసాగర్,చంద్రుడు,జమున,అలివేలమ్మ, ఆనంద్,కుమార్, విజయ, నాగమణిలు పాల్గొని మొక్కలు నాటారు.

## సమిష్టి కృషితో కేజీహెచ్ అభివృద్ధి



**విశాఖపట్నం, జూలై 13 (నిఘా న్యూస్):** అందరం కలిసి సమిష్టిగా పని చేద్దామని ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని విశాఖ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం కేజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు.సీటి, ఎంఆర్ఐ, స్కానింగ్ సెంటర్ ను పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలు పై ఆరా తీశారు. అక్కడున్న పరిస్థితిని తెలుసుకున్నారు.



వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం సంతకాల సేకరణ. మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీ లతో జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండ..

*-వలిగొండ, జూలై 13 (నిఘా న్యూస్):*

## నేడు శాఖాంబరి అలంకరణలో అమ్మవారి దర్శనం

### సాయంత్రం అమ్మవారి ఘటం ఊరేగింపు ప్రారంభం



**బాగ్ అంబర్ పేట్, జూలై 13 (నిఘా న్యూస్):** ఆషాడమాస బోనాల జాతరలో భాగంగా ఈనెల 14వ తేదీ ఆదివారం అంబర్ పేట శ్రీ మహంకాళి అమ్మవారు శాఖాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన సేవా సమితి ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపింది. శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్న నేపథ్యంలో వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించనున్నట్లు తెలిపింది. అదే రోజు సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఘటం ఊరేగింపు ప్రారంభమవుతుందని సేవాసమితి తెలిపింది. మోర పండిత్ ముదిరాజ్ ఘటాన్ని తల మీద పెట్టుకుని మహంకాళి అమ్మవారి దేవాలయం నుంచి బొడ్రాయి వరకు ఊరేగింపుగా వెళతారని దేవస్థాన సేవా సమితి తెలిపింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది.

## సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి సన్మానం



**గచ్చిబౌలి, జూలై 13 (నిఘా న్యూస్):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (సాట్స్) చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కె. శివసేనారెడ్డిని పిఈటీలు, పి.డి లు ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి ,రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య ల ఆధ్వర్యంలో చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. గచ్చిబౌలిలోని సాట్స్ అథ్లెటిక్స్ స్టేడియంలో శనివారం నూతన చైర్మన్ శివసేనారెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భారీ సంఖ్యలో పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడ అభిమానులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## గురు పౌర్ణమి ఉత్సవాలకు ఆహ్వానం

### భక్తులకు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ విజ్ఞప్తి



**అంబర్ పేట్, జూలై 13 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21న తేదీ ఆదివారం శ్రీ సాయిబాబా వారి గురు పౌర్ణమి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మేనేజర్ గోవింద్ రాజ్, దేవాలయ పురోహితుడు సౌరబ్ లు తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం వారు భక్తులకు అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఉత్సవాలను పురస్కరించుకుని 21వ తేదీ రోజు ఉదయం 5.15 గంటలకు కాగడ హారతి, 6 గంటలకు అభిషేకం,7 ఏడు గంటలకు దేవస్థానం అర్చన,7.30 గంటలకు భక్తులు పూజలు జరుగుతాయన్నారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు దేవాలయంలో శ్రీ సాయి సత్య వ్రతం జరుపబడుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి ఒంటిగంటకు అన్నదానం సాయంత్రం 6.15 గంటలకు సంధ్య హారతి,7.30గంటలకు భజన,8.30 గంటలకు శేజ హారతి జరుగుతుందన్నారు. ఈ పూజాధి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో సాయిబాబా వారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

### దేశమంటే మట్టి, మతం కాదు..

# కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని

- గోకినేపల్లి వెంకటేశ్వర రావు ఎ.ఐ.పి.కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.
- మధిరలో పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులు





**మధిర, జులై 13 (నిఘా న్యూస్):** దేశమంటే మట్టి,మతం అని చూపించే పార్టీలు ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.పి.ఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వర రావు అన్నారు.ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులు శనివారం మధిర పట్టణంలో ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా.. మద్యం,మతం,మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారని, భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లాంటి దేశభక్తుల స్ఫూర్తితో సమాజం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత సంఘం జెండాను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేవస్ ప్రదీప్ ఆవిష్కరణ చేయగ,అమరవీల సంతాపాన్ని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.అజయ్ ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనంతో సంతాపం ప్రకటించారు. శాస్త్రీయ విజ్ఞానం జీవన విధానంలో భాగం కావాలి: ఎం.హన్మేష్. గ్రహాంతరాల్లో విహరించే విజ్ఞానం పెంపోదు తున్నా మనుషుల మధ్య మూఢచారాలు,ఆశాస్త్రీయ భావాలు అడ్డు గోడలుగా మారాయన్నారు. పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. హన్మేష్. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో 'శాస్త్రీయ విజ్ఞానం అంశంపై ఆయన మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ ఆలోచనలు మనిషి జీవన విధానంలో భాగం కావాలని, అందులో యువత పాత్ర కీలకమైనదని అభిప్రాయం వెల్లబుచ్చారు. సమాజంలో గూడు కట్టుకున్న మూఢచారాలు మనుషుల మధ్య చిచ్చు పెట్టె శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని, యువత వీటిపట్ల క్రియాశీలంగా ఉండి చైతన్య పెంపోందించాల్సిన భాద్యత ఉందన్నారు.ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారత దేశ ప్రత్యేక లక్షణమన్నారు. సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.జి.రాంచందర్. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా కులం - మతం అంశంపై రామచందర్ మాట్లాడారు.నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడ లాంటిది అన్నారు.కులం పేరుతో మతం పేరుతో దేశం నిత్యం అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు.కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మధిర డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు,పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, సహాయ కార్యదర్శి ఎన్.వి రాకేష్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, గణేష్, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ హత్య కేసును

# 12 గంటల్లో చేదించిన పోలీసులు.. నిందితుడు అరెస్ట్..

- టిక్ టాక్, సోషల్ మీడియా ఆక్టివిటీ వల్లే మధు స్మిత హత్య
- వివరాలను వెల్లడించిన ఏసిపి చక్రపాణి





**ఉప్పల్, జూలై 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ పీఎస్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో భార్యను చంపి పరారైన భర్త ప్రదీప్ ని 12 గంటలలో ఛేదించి పట్టుకున్నారు. టిక్ టాక్, సోషల్ మీడియా ఆక్టివిటే మధుస్మిత హత్యకు దారి తీసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం హత్య కేసుపై ఉప్పల్ లోని ఏసిపి కార్యాలయంలో ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం లో వివరాలను వెల్లడించారు. ఉప్పల్ న్యూ భరత్ నగర్లో శుక్రవారం ఉదయం ఒక ఇంట్లో గది నుండి దుర్వాసన రావడంతో స్థానికులు 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని గది తెరిచి చూడగా కుళ్ళిన స్థితిలో బస్తా సంచిలో మహిళా మృతదేహాన్ని గుర్తించారు. ఒరిస్సా కి చెందిన మధుస్మిత, ప్రదీప్ దంపతులు, న్యూ భరత్ నగర్ లో ఆరు నెలలుగా ఒక అద్దె ఇంట్లో ఉంటున్నాను. వీరికి 8 నెలల కూతురు ఉన్నది. ప్రదీప్ న్యూ భరత్ నగర్ లోని కోణార్క్ హోటల్లో మాస్టర్ గా పనిచేస్తున్నాడు.గతంలో ఒరిస్సాలో ప్రదీప్ పై హరస్మెంట్ కేసు నమోదు అయింది. కేసు కాంప్రమైజ్ అయింది. మధుస్మిత టిక్ టాక్ చేస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. సమయానికి ప్రదీప్ కు ఫుడ్ వండి పెట్టకపోవడం, మధు స్మిత సోషల్ మీడియా యాక్టివిటీ ప్రవర్తన ప్రదీప్ కి అనుమానాన్ని కలిగించింది. అనుమానం కాస్త తరచు గొడవలు జరిగేవి. ఈనెల 7 ఆదివారం రాత్రి తలపై చపాతీ కర్ర తో కొట్టి, చీరతో మెడకు చుట్టి చంపి బస్తాసంచిలో కట్టి బాత్ రూమ్ లో వదిలి తన కూతుర్ని తీసుకోని వెళ్ళాడు.తన కూతుర్ని తీసుకోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కి వెళ్లి గుర్తు తెలియని ప్యాసింజర్ కి తన కూతుర్ని ఇచ్చి ఇప్పుడే వస్తా కొంచం చూడండి అని చెప్పి అక్కడి పరార్ అయ్యారు. బేగంపేట్ లో ఉన్న తనకి తెలిసిన స్నేహితుడు వద్దకి వెళ్లి స్నేహితునితో పాటు ఒక ప్రయివేట్ హోటల్ లో పనిచేస్తున్నాడు. ఉప్పల్ న్యూ భరత్ నగర్ లోని కోణార్క్ హోటల్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు బేగంపేట్ లో ప్రదీప్ ని అరెస్టు చేసి నిందితుని డిమాండ్ కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేత



### టియు డబ్ల్యూ జే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు

**ముస్తాబాద్, జూలై 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు ప్రెస్ క్లబ్ కొరకు స్థలం కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అబ్రమేని దేవేందర్ మాట్లాడుతూ ముస్తాబాద్ లో ప్రెస్ క్లబ్ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు పత్రికా సమావేశాలు నిర్వహించడంలో ప్రెస్ క్లబ్ కు సొంత భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సభ్యులు సమావేశాలు నిర్వహించుకు నేందుకు ఇబ్బందిగా మారిందని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరరావు గౌరవ అధ్యక్షులు చెవుల మైలారం యాదవ్, అవధూత శేఖర్, ఉపాధ్యక్షులు మేకర్తి శ్రీనివాస్, మెంగని రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దిగారి దేవరాజు, కోశాధికారి కడమంచి రవి, కార్యదర్శులు గుండవేని దేవరాజు, డొక్క రాజేష్, కార్యవర్గ సభ్యులు దబ్బెడ రమేష్, నేరెళ్ల స్వామి, లింగంపల్లి రాజేష్, కొల్లూరి సంతోష్, కర్రోల్ల రాజు, కరికే అంజయ్య పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యానికి పసికందు బలి

- రీల్స్ చూస్తూ నిర్లక్ష్యం వహించిన స్టాఫ్ నర్స్.. పసికందు మృతి
- ఖమ్మం జిల్లా తల్లాడ పీహెచ్సీలో ఘటన




**తల్లాడ, జులై 13 (నిఘా న్యూస్):** నవ మాసాలు ఓ తల్లి తన గర్భంలో పెంచుకున్న పసి బాలికని వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ బాలిక మృతి చెంది.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ దండిపల్లి లావణ్య తన గుడ్ డెలివరీ డేటు కావడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు తల్లాడ పీహెచ్సీకి డెలివరీ నిమిత్తం తీసుకుని వెళ్లారు.ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న కళావతి అనే యువతి నిర్లక్ష్యం వహించిందని బాధితుల ఆరోపిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో లావణ్య కు డెలివరీ పెయిన్స్ రావడంతో భర్త దాడిపల్లి అశోక్ స్టాప్ నర్స్ కళావతికి చెప్పాడు. అయినా కళావతి తన మాటలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఆమె సెల్ ఫోన్ లో రిల్స్ చూస్తూ కాలం వెళ్ళబుచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నారుగూడెం గ్రామంలో పల్లె దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు వై.గోపి డెలివరీ చేయుటకై ఆసుపత్రికి రాగా స్టాఫ్ నర్స్ కళావతి, ఏఎన్ఎం త్రివేణి, ఆశా వర్కర్ ఉమా డెలివరీ చేస్తున్న సమయంలో ఆమెకు పల్స్ రేట్ తగ్గి క్రిటికల్ గా మారిందని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవెళ్లాలని చెప్పారు.ఇప్పుడు సగంలో ఎలా తీసుకుని వెళ్తామని భర్త అశోక్ కాళ్లవేళ్ల పడ్డా పట్టించుకోలేదని వాపోయాడు.యోని నుంచి తలభాగంలో కొంతమేరకు వచ్చిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడం ఏంటని బంధువులు ఆందోళన చేశారు.దీంతో డాక్టర్ వై.గోపి బేబీని గంట తర్వాత బయటికి తీశారు. అప్పటికే బేబీ ఉమ్మ నీరు తాగి చనిపోయుందని బాధితులు ఆరోపిస్తున్నారు. లావణ్య పరిస్థితి క్రిటికట్ గా మారడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించేందుకు 108 కు కాల్ చేశామని వారు కూడా సహకరించాలేదని వాపోయారు. దీంతో గతిలేక లావణ్య బంధువులు ప్రైవేట్ వెహికల్ తో ఖమ్మం లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి ఆమెకు వైద్యం చేయిస్తున్నారు.ఘటన ఖమ్మంలో జిల్లాలో కలకలం రేపింది.ఖమ్మం జిల్లా తల్లాడలో ప్రభుత్వం ఆసుపత్రిలో ఇలాంటివి తరుచూ జరుగుతున్నాయని బాధితులు, స్థానికులు చెబుతున్నారు.దీనిపై అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

## ప్రేమలో విఫలమై యువకుడి ఆత్మహత్య...



**ముస్తాబాద్, జూలై 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామనికి చెందిన తుడుము శ్రీనాథ్ (24) అనే యువకుడు ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ గ్రామ శివారులో మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. పురుగుల మందు తాగిన శ్రీనాథ్ ని గమనించిన కొందరు రైతులు పోలీసులకి సమాచారం అందించారు. స్థానిక పోలీసు అధికారులు శ్రీనాథ్ ని సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా తెలిపారు. అక్కడి నుండి మెరుగైన వైద్యచికిత్స కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనాథ్ ఈరోజు ఉదయం మరణించినట్లుగా పోలీసులు ప్రకటించారు. ఇదిలా ఉంటే మృతుడు శ్రీనాథ్ ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించడంతోనే శ్రీనాథ్ బలవన్మరణానికి పాల్పడినట్లు మృతుని బంధువు తుడుము మహేష్ తెలిపారు. తుడుము మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ముగిసిన జిల్లా స్థాయి శాస్త్రీయ తెనెటీగల పెంపకం శిక్షణా శిబిరం

### ముగింపులో పాల్గొన్న ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజ ప్రభకార్



**రాజేంద్రనగర్, జులై 13 (నిఘా న్యూస్):** తేనెటీగల పెంపకం ఎంతో లాభదాయకంగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరు తేనేటీగల పెంపకం పై దృష్టి సారించి అధిక లాభాలను ఆర్జించాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజ ప్రభకార్ సూచించారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన పరిశోధనా స్థానం,లో ఈనెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు తేనె తీగల పెంపకం పై శిక్షణ శిబిరాన్ని ఉద్యానవన శాస్త్రవేత్తలు నిర్వహించారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి శాస్త్రీయ తెనెటీగల పెంపకం శిక్షణా శిబిర కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ శిక్షణలో తేనేటీగల పెంపకంపై అనుభవం గల పలు రంగాలకు చెందిన నిపుణులతో పలువురికి శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ ముగింపు కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజ ప్రభకార్ శిక్షగా శిబిరానికి విచ్చేసి తెనెటీగల పెంపకం ఆవశ్యకత శాస్త్రీయ పద్ధతులలో పెంపకం వలన జరిగే లాభల గురించి వివరించారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమానికి పలు జిల్లాల నుండి వచ్చిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా నెర్చకొన్న విధ్యను ఉపయోగించి తమ తమ స్వక్షేత్రాలలో విజయ వంతంగా తెనెటీగల పెంపకం చేపట్టాలిని,తెనెను, ఇతర ఉప ఉత్పత్తులు ఉత్పత్తిని చేపట్టి ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి అనిత కుమారి భోదన బోధనేతర సిబ్బందిని అభినందించారు.

## ఖాళీ స్థలాలను చెత్త రహితంగా మార్చాలి

### జీహెచ్ఎంసీ కమీషనర్ కు విజ్ఞప్తి



**బాగ్ లింగంపల్లి, జులై 13 (నిఘా న్యూస్):** మహానగరంలో వేలాది ప్రయివేట్, ప్రభుత్వ ఖాళీస్థలాలు మురికి కూపాలుగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్ధాలతో పేరుకుపోయాయని, దానివల్ల భూగర్భ జలాల కలుషితం తార స్థాయికి చేరుతోందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " ఆందోళన వ్యక్తం చేసింది. సీజన్ వర్షాలు సమీపిస్తున్న వేళ తక్షణమే ఆయా స్థలాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రాపాలికి కౌన్సిల్ అధ్యక్షుడు రంగయ్య విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దశాబ్దాలుగా వివాదాల్లో ఉన్న అనేక ఖాళీ స్థలాలు దుర్గంద కాసారాలుగా ఉన్నాయని, జీహెచ్ఎంసీ సిబ్బంది కొన్ని ప్రత్యేక సందర్భాల్లో తప్పితే ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆ స్థలాల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మిగులు ఆహార పదార్థాలతో తీవ్ర సమస్యలు సృష్టిస్తూ స్థానిక ప్రజలకు, చిన్నపిల్లల ఆరోగ్యాన్ని తీవ్ర ప్రభావానికి గురించేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కౌన్సిల్ చేసిన విజ్ఞప్తికి కొద్ది కాలం జీహెచ్ఎంసీ సిబ్బంది ఆయా స్థలాలపై స్థానికులు చెత్త వేయకుండా నిఘా పెట్టి తర్వాత తప్పుకున్నారని గుర్తు చేశారు. ఈ ఉదాసీనత కారణంగా రానున్న వానలతో భూగర్భ జలం మరింత కాలుష్య ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. కమీషనర్ అమ్రాపాలి కొద్ది రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తున్న నేపథ్యంలో ఈ రకమైన సమస్యలకు పరిష్కారం జరుగుతుందన్న ఆశ చిగురించిందని పేర్కొన్నారు. తక్షణమే కమీషనర్ క్షేత్రస్థాయిలో అధికారులతో ఖాళీ స్థలాల నివేదిక తెప్పించుకొని ఈ కాళీ జాగాలను చెత్త -ప్లాస్టిక్ వ్యర్థ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. భూగర్భ జలాల కలుషితానికి ప్రధాన కారణమయ్యే ఈ ఖాళీస్థలాల నిర్వహణ చేయని స్థలయజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో పాటు తీవ్రంగా ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై దృష్టి సారించి కట్టడి చేయాలని కోరారు.



## ఎల్ఓసి చెక్కు అందజేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**అంబర్‌పేట్, జూలై 13(నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ కు చెందిన అజయ్ కు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శనివారం అందజేశారు. బర్కత్ పురలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి అజయ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై. అమృత, అంబర్ పేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### యాదగిరిగుట్టకు పాదయాత్రగా బయలుదేరిన గౌరెల్లి కాంగ్రెస్ నేతలు



**అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 13(నిఘా న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని గౌరెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి వారి దర్శనం కోసం పాదయాత్ర చేసుకుంటూ బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని మండల తాజా మాజీ ఎంపీపీ బుర్ర రేఖా గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన ఫలమే ఈ రోజు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది అన్నారు. తక్షణమే సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ కో అప్షన్ గౌస్ పాషా, బుర్ర లింగం గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందుకున్న రాజశేఖర్


### హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్



**ఘట్‌కేసర్, జూలై 13 (నిఘా న్యూస్):** ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కృషి చేయటం తో పాటు అణగారిన ప్రజలకు అండగా ఉండి అదుకున్నప్పుడే సార్ధకత ఉంటుందని హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. నగరంలోని రవీంద్రభారతిలో జాతీయ మానవ హక్కుల, వినియోగదారుల సమితి 7వ వార్షికోత్సవం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నోజిగూడకు చెందిన కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అందించినందుకు గాను ఆయన విశిష్ట సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ వర్క్ అవార్డును హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ప్రజలకు హక్కుల పట్ల అవగాహన కల్పించటం తో పాటు. ఆపదలో ఉన్నా, అన్యాయానికి గురైన వేంటనే అండగా ఉంటు అదుకోవటం, వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తున్న రాజశేఖర్ ఆదర్శప్రాయుడని చెప్పారు. చాలా మంది అభాగ్యులు చట్టాల పట్ల అవగాహన లేక అన్యాయలకు గురవుతున్నారన్నారు. జాతీయ మానవ హక్కుల, వినియోగదారుల సమితి సేవలు అట్టడుగు వర్గాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల, వినియోగదారుల సమితి ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు ఆర్ కే జైన్, జాతీయ మహిళా సెల్ అధ్యక్షురాలు జ్యోతి జైన్, రాష్ట్ర అధ్యక్షురాలు సహేరా భాను తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు ఆషాడ సారె సమర్పణ

**పెడన, జూలై 13 (నిఘా న్యూస్):** ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో శ్రీ వాసవి అమ్మవారికి పార్వతిదేవి అలివేలుమంగ పద్మావతి, మహిషాసుర మర్దని, బాలాత్రిపుర సుందరి అమ్మవార్లకు పెడనలోని గ్రామ దేవత పైడమ్మ అమ్మవారికి, అగస్తేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ దేవి అమ్మవారికి శ్యామలాంబ గుడిలో శ్యామలాంబ అమ్మవారికి ముత్యం గుడి చిన్న పైడమ్మ అమ్మవారికి ఆషాఢ సారె, చలిమిడి, చీర, పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, స్వీట్స్, పండ్లు మొదలగునవి శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు వందమంది ఆషాఢ సారె అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు లలిత పారాయణం, మహాలక్ష్మి అష్టకం, లింగాష్టకం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఆషాఢ సారె సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా.కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి, సలహాదారులు ఆలపాటి లక్ష్మి కొమ్మూరి శారద కొల్లూరి మంజులత అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ఉపాధ్యక్షులు జవ్వాజి మాధవి, తమ్మన అన్నపూర్ణ కార్యదర్శులు కొమ్మూరి సంధ్యారాణి, కొల్లిపర సుందరి, కొత్త ప్రసన్నలక్ష్మి కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, జల్లూరి నిర్మల, మామిడి రేణుక, జల్లూరి పద్మావతి, మామిడి మాధవి తదితరులు పాల్గొన్నారు.



### నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు కంపనీపై

# పోలీసుల పంజా

- తహ ఫుడ్స్ పేరున అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ
- వారి వద్ద నుంచి 6 క్వింటాళ్ళ నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం
- నకిలీ ఆహారా పదార్థాలు తయారీ దారుల పై ఉక్కుపాదం మోపుతాం
- రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్




**సంగారెడ్డి, జూలై 13 (కలం నిఘా న్యూస్):** నకిలీ ఆహారా పదార్థాలు ఎవరు తయారు చేసిన కఠిన చర్యలు చేపడుతామని రూరల్ 3అశోక్ పేర్కొన్నారు. శనివారం నమ్మదగిన సమాచారాం జులకల్ గ్రామం లో తహ ఫుడ్స్ అల్లం వెల్లుల్లి తయారీ కంపినిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దెబ్బ తీసే విధంగా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారని తనిఖీల్లో తెలిందాని పేర్కొన్నారు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు డబ్బాలను పరిశిలచారని పూర్తిగా నాసిరకం కలిగి ఉన్నవని తెలిపారు. తహ ఫుడ్స్ కంపనీ నుంచి వ5 నుండి 6క్వింటాళ్ల నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ నెల తేదీన సాయంత్రం 5: గంటలక్రైమ్ నెంబర్: 67/2024, సెక్షన్ 274, 275, 125 బి.యన్.యస్. సమయంలో వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇంద్రకరణ్ పి.యస్. ఎస్ ఐ పి విజయ్ కుమార్ మరియు సంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అయిన దర్మేందర్ తో శనివారం జాయింట్ ఇన్స్పెక్షన్ చేశామని తెలిపారు. జుల్కల్ గ్రామం నందు ఆవరణలో తహ ఫుడ్స్ పేరుతో అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న పరిశ్రమను సందర్శించమన్నారు., సంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అల్లం వెల్లులి పేస్ట్ తయారీకి వినియోగించే మెటీరియల్స్ శాంపిల్స్ ను తీసుకొని, హైదరాబాద్ ల్యాబ్ లో పరిశోదన కోసం పంపిచడం జరిగిందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారి దర్మేందర్ పాల ఫిర్యాదులో మొహమ్మద్ వసీం (30) సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: జుల్కల్ గ్రామం, కంది మండలం, సంగారెడ్డి జిల్లా తన ఇంటి నెంబర్ H-No: 2-52/1, ఆవరణలో తహ ఫుడ్స్ కంపనీ పేరుతో నాసిరకం అల్లం వెల్లుల్లిని, తయారు చేస్తున్నారని వెల్లడించారు. తక్కువ ధర కలిగిన ఇతర ముడి పదార్థాలను వినియోగించి, పరిశ్రమలో ఎలాంటి పరిశుభ్రతలు పాటించకుండా అపరిశుభ్రమైన పరిస్థితులలో నాణ్యత లేని వెల్లుల్లి, ఇతర ముడి సరుకులు ఉపయోగించి అక్రమంగా నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారని తెలుపడం జరిగిందని అన్నారు. ఇతర రాష్ట్రంలకు ఈ నకిలీ పేస్టు సరఫరా చేసి సొమ్ము చేసుకొవడం జరిగిందని పేర్కొన్నారు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నాడని, తెలిపారు. నకిలీ అల్లం వెల్లులి పేస్ట్ ప్రజల ఆరోగ్యానికి హానికరం కలిగించిన కంపనీ యజమాని పై చట్టరిత్య కేసు నమోదు చేశామని తెలిపారు. తహ ఫుడ్స్ కంపనీ యజమాని మహ్మద్ పై చట్ట ప్రకారం కంపెని యజమాని వసింపై కేసులు నమోదు చేశామని తెలిపారు. కంపెనీని సీజ్ చేయడం జరిగిందన్నారు. నకిలీ వస్తువులు తయారీ కంపెనీలు ప్రజలకు తెల్పిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాస్తిక సమాజం మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**పాలకుర్తి, జూలై 13 (నిఘా న్యూస్):** మూఢనమ్మకాల నిర్మూలన కోసం శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం గడిచిన ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా శాస్త్రీయ దృక్పథంతో పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. శనివారం మండల కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రజా వైద్యులు డాక్టర్ జి వై సోమయ్య బానస రాష్ట్ర నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్యతో కలిసి భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్రం మూడో మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జీవై సోమయ్య మాట్లాడుతూ ప్రజలందరూ కూడా మూఢ నమ్మకాలను వీడాలని మూఢత్వంలో మునిగి దొంగ బాబాల చేతిలో మోసపోవద్దని తెలిపారు. మూఢ నమ్మకాలను మూఢ విశ్వాసాలను తొలగించే ఈ నాస్తిక మహాసభలు పి ఆర్ రెడ్డి భవన్ హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా వడ్డేపల్లి రోడ్డులో డాక్టర్ జయ గోపాల్ ప్రాంగణంలో ఈ నెల 24 వ తేదీన నిర్వహిస్తున్నామని కుల మతాంతర మూఢనమ్మకాలను పోగొట్టుకోవాలనుకునే వాళ్ళు ఈ సభకు ఎక్కువ మొత్తంలో వచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమిస్తుంటే కొంతమంది దొంగ బాబాలు స్వామీజీలు ప్రజలను మూఢ నమ్మకాలు మూఢ విశ్వాసాల వైపు మళ్లించి వేలకోట్ల అక్రమ ఆస్తులు సంపాదిస్తున్న పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబెట్టారు. పాలకులే కొన్ని మతాలను ప్రోత్సహిస్తే ఇక మైనార్టీల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు ప్రజలందరూ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన తరుణంలో అనాగరిక మైన పద్ధతులను పాటించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పసులాది ప్రశాంత్ బీరెల్లి రవి వర్మ, కాకర్ల కృష్ణ కుమార్ పసులాది యాకయ్య, చిట్యాల కొండయ్య శంకర్, ఎల్లయ్య సోమయ్య, రాజు సోమచందర్, బొట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ జితేందర్ రెడ్డిని శాశ్వతంగా తొలగించాలి


- డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్
- బాధిత కుటుంబానికి పరిహారం అందించాలి
- డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ




**వరంగల్, జూలై 13 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుల్ లను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి, హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి,చట్ట ప్రకారం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని డిబిఎఫ్ ఆద్వర్యంలో పరమార్శించారు. ఎస్ఐ శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉన్నతమైన పోలీసు శాఖలో కూడా కుల వివక్షత ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది కొట్ల నష్ట పరిహారం అందించి, కుటుంబంలో ఉద్యోగం,పిల్లల చదువును రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలన్నారూ. సిఐ,నలుగురు కానిస్టేబుల్ లను వెంటనే ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించాలని,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్ట ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసు శాఖలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ ఎబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కలకొటి మహేందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, హెల్ఎచ్ పియస్ నాయకులు అజ్మీరా వెంకట్, రవి, ప్రసంగి, మల్లేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

**ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తుంటే మౌనం వహిస్తున్న రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు**





**ఇల్లందు, జూలై 12 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామ పంచాయతీ కొత్త పూసపల్లి గ్రామనికి వలస వాదులుగా వచ్చిన ఓ గిరిజనేతరుడు అదే గ్రామంలో తిష్ట వేసి ఆ గ్రామంలోని స్థానికులు ఎవరైతే తనమాట వింటారో వాళ్లకు మందు విందు పార్టీలు ఏర్పాటు చేస్తూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటాడనే ప్రచారం.తన మాట వినని వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి ఏదైనా ఓ కేసులో ఇరికించడం తన నైజం అంటూ వాపోతున్నారు. ఆ గ్రామానికి చుట్టుపక్కల భూములను కొనుగోలు చేసినట్టుగా ఓ సంస్థలో ఉద్యోగిగా నిర్వహించే వ్యక్తితో పెద్ద మనుషుల సంతకాలను సైతం ఫోర్జరీ చేసి పత్రాలు సృష్టించినట్టు చర్చనీయాంశంగా మారింది.కబ్జాలు చేసిన భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అందులో మామిడి. నిమ్మ, జామ ఇతరితర తోటలను ఏర్పాటు చేస్తు గత ప్రభుత్వంలో ఉన్న అధికారులను చెప్పు చేతుల్లో పెట్టుకొని భూములను ఆదివాసి గిరిజన (లంబాడి) లకు అమ్మేస్తూనరంటూ స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ స్థానికులు ఓ (నీటి) కుంటను ఏర్పాటు చేసుకోగా ఆ కుంట తూమును సైతం కబ్జా చేసుకొని ఆ గిరిజనేతరుడు తన చేనులోకి తిప్పుకున్న వైనం.ఎన్నో ఏళ్లగా తాతల తండ్రులు ఇక్కడే జీవనం సాగిస్తున్న మాకు లేని భూములు వలస వాదులకు ఎక్కడివంటూ ప్రశ్నించారు.

గత ప్రభుత్వ నాయకుల అండదండలతో భూ కబ్జాలకు పాల్పడుతున్న ఇప్పటికీ రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని పరిస్థితి అంటున్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం భూకబ్జాలకు చెక్ పెట్టేందుకు సన్నహాలు చేస్తుంటే మరోవైపు భూకబ్జాలు పెట్రేగిపోతున్నాయంటూ స్థానికులు ఆగ్రహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి భూములపై సర్వే నిర్వహించి అవి ఫారెస్ట్ భూములా, లేక రెవిన్యూ భూములా నిర్ధారణ చేసి వాటిని కాపాడుకోవాలని అధికారులను కోరారు.



## మహామంత్ర కోటి జప యజ్ఞం

### సామూహిక లింగార్చన శుభారంభం

### జగద్దురువులు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి

**సదాశివపేట, జూలై 13 (నిఘా న్యూస్):** సామూహిక దైవ ఆరాధన శివానమా జపం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందని శ్రీ కాశీ జ్ఞాన సింహస నాదిశ్వర 1008 జగద్గురువులు డాక్టర్. చేంద్రాశేఖర శివాచార్య మహా స్వామీ అన్నారు.శనివారం సదాశివపేట వీరాశైవ సమాజం చౌకీ మఠం అధ్వర్యంలో శివ పంచాక్షరీ మహామత్ర కోటి జప యజ్ఞ%శీ% కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఉపదేశించారు. సామూహికంగా శివ లింగా అర్చనలు నిర్వహించడం ద్వారా మహెూన్నత కార్య సిద్ధిని కలిగిస్తుందని తెలిపారు. పంచాక్షరి మహామంత్ర జపం ఎంతో ఉత్కృష్టమైనదని పేర్కొన్నారు. ఇలాంటిజపయోగంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు .ఇలాంటి ఈ మహెూన్నత కార్యం సదాశివపేట భక్తులకు దక్కిందని అన్నారు. ఇలాంటి సామూహిక ఆధ్యాత్మికమైన కార్యక్రమాల వల్ల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం, చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, కోశాధికారి పులు మామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, సమాజం గౌరవ సభ్యులు, అర్చక పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులందరికీ కూడా అన్నప్రసాద అవతరణ లింగైక్య తోట శరణమ్మ-సదాశివుడు పటేల్ మరియు తోట మాణిక్యమ్మ- శంకరప్ప పటేల్ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.


## నాటిన మొక్కలను ఎండి పోకుండా చూడాలి



**పహాడీషరీఫ్, జూలై 13(నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ ఒకటవ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో వన మహెూత్సవ కార్యక్రమంలో నాటిన మొక్కలను ట్రీస్ పార్కును నర్సరీని శాలిటేషన్ పనులను అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించడానికి విచ్చేశారు. కమిషనర్ వెంకటరామ్ సాధారణంగా ఆహ్వానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ మాట్లాడుతూ మొక్కలు నాటే విషయంలో మున్సిపల్ కు విధించిన టార్గెట్ ను పూర్తి చేయాలని, పారిశుధ్య పనులు సకాలంలో నిర్వహించి వానకాలంలో సీజన్ వ్యాధులు ప్రభల కుండా పలు చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకట్రామ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్లు మల్లేష్, జంగయ్య పాల్గొన్నారు.

## చేనేత బకాయిలు 104 కోట్లు చెల్లించండి

**పెడన, జూలై 13 (నిఘా న్యూస్):** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో చేనేత సొసైటీను సందర్శించిన రాష్ట్ర చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సొసైటీ వద్ద భారీ ఎత్తున చేరుకున్న చేనేత కార్మికులు వస్త్రాలు తయారు చేసే నూలుపై సబ్సిడీ ఇవ్వాలని, గత ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ బకాయిలు రాష్ట్ర మొత్తం మీద 104 కోట్లు గత ప్రభుత్వం నిలుపుదల చేసిందని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం ఆ బకాయిల సొమ్ము తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు.వారి సమస్యలను తెలుసుకున్న మంత్రి ఎస్.సవిత ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ రానున్న రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొర్రా కాశి, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు కృత్తివెన్ను మండల జనసేన పార్టీ అధ్యక్షులు తులసి రామ్, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు స్వామినాథ్ బిజెపి మండల అధ్యక్షుడు బండ్రెడ్డి ఆంజనేయులు, ఎక్స్ ఎంపీపీ కాసాని శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com